క్లుప్తంగా

శ్రీనివాస రామానుజన్ స్ఫూర్తితో రాణించాలి



సాక్షి నెట్‌వర్క్ : గణిత పితామహుడు శ్రీనివాస రామానుజన్ స్ఫూర్తితో విద్యార్థులు రాణించాలని వక్తలు ఆకాంక్షించారు. నర్సంపేట, వర్ధన్నపేట, నల్లబెల్లి, గీసుకొండ, పర్వతగిరి, రాయపర్తి, ఖానాపురం, చెన్నారావుపేట మండలాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్లలో శనివారం శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు నిర్వహించారు. విద్యార్థులకు రామానుజన్ జీవిత చరిత్రపై వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందచేశారు. గణిత శాస్త్రానికి శ్రీనివాస రామానుజన్ చేసిన సేవలను వివరించారు.

నోట్‌బుక్స్ పంపిణీ



నర్సంపేట : పట్టణంలోని రామాలయం స్కూల్‌లో విద్యార్థులకు రోటరీ క్లబ్ అధ్యక్షుడు టి.యుగంధర్ శనివారం నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని ప్రణాళికాయుతంగా చదివి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, కోశాధికారి రాహుల్, గవర్నర్ కోటేశ్వర్, పవన్‌రావు, ఉపాధ్యాయులు రవీందర్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ సిబ్బందికి దుప్పట్లు..



వర్ధన్నపేట : మండలంలోని దమ్మన్నపేటలో గ్రామ పంచాయతీ సిబ్బందికి థౌజెండ్ పిల్లర్స్ ఆఫ్ లయన్స్ అధ్యక్షుడు చొప్పరి సోమయ్య శనివారం దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. చలికాలం నేపథ్యంలో లయన్ రమణారెడ్డి సహాయంతో దుప్పట్లు అందజేసినట్టు తెలిపారు.

సన్మానం



పర్వతగిరి : తెలంగాణ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేశ్‌రెడ్డిని కాంగ్రెస్ అనుబంధ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్‌రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్‌నాయక్, నాయకులు శనివారం సన్మానించారు. తొలుత అన్వేశ్‌రెడ్డిని దేవేందర్‌రావు, శ్రీనివాస్‌నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడారు. మండలంలో పంటల సాగు, భూముల స్వభావం, తదితరాల గురించి అన్వేశ్‌రెడ్డికి వివరించారు. కార్యక్రమంలో ఎస్టీ సెల్ నాయకులు భాస్కర్‌నాయక్, మోహన్‌నాయక్, రవి, చిరంజీవి పాల్గొన్నారు.

క్రమశిక్షణతో చదివితే కలలు సాకారం



నర్సంపేట రూరల్ : విద్యార్థులు అంకితభావంతో చదివితేనే కలలు సాకారమవుతాయని మెడికల్ కాలేజీ సూపరింటెండెంట్ కిషన్, టాస్క్ సీఈఓ శ్రీకాంత్ సిన్హా స్పష్టం చేశారు. నర్సంపేట మండలం లక్నెపల్లి శివారులోని బాలాజీ విద్యాసంస్థల్లో శనివారం నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే వేడుకలకు వారు అతిథులుగా హాజరై 2024 విద్యా సంవత్సరంలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు పట్టాలు అందజేశారు. అలాగే మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థులకు బంగారు, వెండి పతకాలు బహూకరించి అభినందించారు. అనంతరం వారు మాట్లాడారు. ఐటీ పరిశ్రమలో వస్తున్న మార్పులు, కృత్రిమ మేధ గురించి అధ్యయనం చేయాలని సూచించారు. విద్యార్థులకు నిష్ణాతులుగా తీర్చిదిద్దడంలో టాస్క్ ముందంజలో ఉంటుందని తెలిపారు. కళాశాల చైర్మన్ డాక్టర్ ఏ.రాజేంద్రప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ అనేక మంది విద్యార్థులను నిష్ణాతులుగా తీర్చిదిద్దడంలో యాజమాన్యం, ఉద్యోగులు కృషి చేస్తున్నారని చెప్పారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా లక్ష్య సాధనను మరువొద్దని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో బాలాజీ విద్యాసంస్థల సెక్రటరీ డాక్టర్ జి.రాజేశ్వర్‌రెడ్డి, ఎంబీఏ విభాగం ప్రిన్సిపాల్ డాక్టర్ ఎల్.సంపత్, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్యాంసుందర్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ భానురేఖ, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ నారాయణ, కళాశాల ఏఓ సురేశ్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఫణీంద్ర, సహాయ సమన్వయకర్త చైతన్య తదితరులు పాల్గొన్నారు.

యథేచ్ఛగా 'బెల్టు' దందా

- నిబంధనలకు విరుద్ధంగా షాపుల ఏర్పాటు
- అధిక ధరకు మద్యం విక్రయం
- చర్యలు తీసుకోవడంలో అధికారుల నిర్లక్ష్యం

వర్ధన్నపేట : మండలంలోని పల్లెలతోపాటు పట్టణంలో జోరుగా బెల్టు షాపుల్లో మద్యం విక్రయాల దందా సాగుతోంది. పలు కాలనీల్లోని ఇళ్లలో, హోటళ్లల్లో, కిరాణా షాపుల్లో, మద్యం అమ్మకాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. కార్వర్ట్ బాటిల్‌పై ఎమ్మార్పీకి మించి రూ.20, బీరుకు రూ.20 అదనంగా వసూలు చేస్తున్నారు. అయినా ఎక్సైజ్ శాఖ అధికారులు నిబంధనలు ఉల్లంఘిస్తున్న వారిపై చర్యలు లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పట్టణంతోపాటు గ్రామాల్లో సుమారు 50 నుంచి 60 బెల్టు షాపులు ఉండడం మద్యం దందా జోరుకు అద్దం పడుతోంది.

బెల్టు షాపులతో మహిళలకు ఇబ్బందులు

బెల్టు షాపులతో మహిళలకు ఇబ్బందులు తప్పడం లేదు. అడుగడుగునా బెల్టు షాపులు ఏర్పాటు కావడంతో మహిళలు ఒంటరిగా వెళ్లాలంటే బెంబేలెత్తిపోతున్నారు. జనావాసాల్లో మద్యం ప్రియులు పీకల దాకా తాగి నానా యాగీ చేస్తుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.



వర్ధన్నపేటలోని మద్యం షాపు

సిండికేట్‌గా మద్యం వ్యాపారులు

వర్ధన్నపేటలో మూడు మద్యం షాపులు ఉండగా మండలంలోని ఇల్లందలో మరోటి ఉంది. ఈ షాపుల యజమానులు సిండికేట్‌గా ఏర్పడి బెల్టు షాపులకు మద్యం తరలిస్తూ షాపులో నామమాత్రంగా విక్రయిస్తున్నట్టు తెలుస్తోంది. నేరుగా షాపులో విక్రయిస్తే ఎమ్మార్పీకి మించిన ధరకు విక్రయించే పరిస్థితి లేకపోవడమే ఇందుకు కారణమని సమాచారం. వర్ధన్నపేటలోని రెండు బార్ అండ్ రెస్టారెంట్ల నుంచి సైతం బెల్టు షాపులకు మద్యం సరఫరా అవుతోంది. మద్యం షాపుల్లో నిబంధనలకు విరుద్ధంగా సిట్టింగ్ ఏర్పాటు చేసి మద్యం ప్రియులకు సౌకర్యాలు కల్పిస్తున్నారు.

చర్యలు శూన్యం

మద్యం షాపుల నుంచి అధిక ధరలకు బెల్టు షాపులకు మద్యం తరలుతోంది. వ్యాపారస్తులు సిండికేట్‌గా ఏర్పడడంతో గ్రామాల్లో మద్యం దందా జోరుగా సాగుతోంది. అధిక ధరలకు, మైనర్లకు మద్యం విక్రయించడమే కాకుండా నిబంధనలు ఉల్లంఘిస్తున్నా అధికారులు చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలున్నాయి. ఇకనైనా సంబంధిత శాఖల జిల్లా ఉన్నతాధికారులు స్పందించి విచారణ చేపట్టి నిబంధనలు ఉల్లంఘిస్తున్న షాపుల యజమానులతోపాటు వారికి సహకరిస్తున్నా అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

బెల్టు షాపులను నియంత్రించాలి



పట్టణంతోపాటు గ్రామాల్లో లెక్కలేనంతగా బెల్టు షాపులు దర్శనమిస్తున్నాయి. దీంతో మహిళలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అయినా ఎక్సైజ్ శాఖ అధికారులు చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తోంది. ఉన్నతాధికారులు విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవడంతోపాటు బెల్టు షాపులను నియంత్రించాలి.

– ఈరెల్లి శ్రీనివాస్, వర్ధన్నపేట

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ధ్యేయం

- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హామ్యానాయక్

రాయపర్తి : పాలకుర్తి నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ధ్యేయంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పనులు మంజూరు చేయిస్తున్నారని తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హామ్యానాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి తెలిపారు. మండలంఓలని కొండూరు, ఇతర గ్రామాల్లో మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణ పనులను శనివారం వారు ప్రారంభించి మాట్లాడారు. గ్రామాల్లో బురదరోడ్లు లేకుండా చేయడమే లక్ష్యంగా రోడ్ల నిర్మాణానికి నిధులు అందిస్తున్నారని చెప్పారు.



రోడ్డు పనులను ప్రారంభిస్తున్న హామ్యానాయక్

కార్యక్రమంలో నాయకులు కుందూరు రాంరెడ్డి, ముద్రబోయిన వెంకన్న, గిరగాని రాజు, దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు

నర్సంపేట : పట్టణంలోని శ్రీధర్మశాస్తా అయ్యప్ప స్వామి ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆధ్వర్యంలో అర్చకులు అయ్యప్పస్వామికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ది కళ్యాణి వంశీధర్, వారాహి, శీలం నాగలక్ష్మి రమకిశోర్‌రెడ్డి, శ్రేష్ఠ, స్వాతి, సుఖేశ్‌కుమార్, పాకాల భవాని, చక్రపాణి, అనితదేవి ఉపేందర్, రమ్య శ్రావణ్‌కుమార్, రితన్య, సాద్విక, పెద్ది మాధవి శ్రీధర్, గుణిశెట్టి శ్రావణి శ్రీధర్ అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించి అయ్యప్పస్వాములకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ మాధవశంకర్ గుప్తా మాట్లాడారు. నేడు (ఆదివారం) స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆలయంలో దివ్య పడి పూజ, పుష్పాభిషేకం, మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు. మాలధారులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు పైస సురేశ్, ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్‌రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్, మాదారపు చంద్రశేఖరం, శ్రీరాం ఈశ్వరయ్య, బందారుపల్లి చెంచారావు, పాలకుర్తి శ్రీనివాస్, వజినేపల్లి శ్రీనివాస్, వేణు, మల్యాల రాజు, భరత్, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

పటం పూజ

రాయపర్తి : మండలంలోని జేతురాంతండా గ్రామ పరిధిలోని రావులతండాలో అయ్యప్ప స్వాములు పటం పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు మాట్లాడారు. పడి పూజకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి రూ.15 వేల సాయం అందించారని చెప్పారు. కార్యక్రమంలో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు గాదె రవీందర్ రెడ్డి, నేతావత్ శ్రీధర్, గురుస్వామి నేతావత్ మన్సూర్, నేతావత్ దస్రు, తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతోనే విద్యార్థుల ఉన్నతి

- కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ సుభాశ్

చెన్నారావుపేట : విద్యార్థుల ఉన్నతిలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమన్వయం కీలకమని జిల్లా కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ సుభాశ్, చెన్నారావుపేట స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు పాపమ్మ తెలిపారు. మండలంలోని ఉప్పరపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు పరుపాటి సుధాకర్‌రెడ్డి అధ్యక్షతన శనివారం నిర్వహించిన టీచర్స్, పేరెంట్స్ మీటింగ్‌కు మొబిలైజేషన్ ఆఫీసర్ సుభాశ్, కాంప్లెక్స్ హెచ్‌ఎం పాపయ్య ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడారు. తల్లిదండ్రులకు పౌష్టికాహార దినోత్సవ ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు పోషకాహారం అందిస్తే శారీరక, మానసిక వికాసానికి బాటలు పడతాయని చెప్పారు. విద్యార్థులను తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తుండడంతోపాటు అవసరమైనప్పుడు ఉపాధ్యాయులతో చర్చించి సూచనలు, సలహాలు అందించాలని కోరారు. విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించే దిశగా ఉపాధ్యాయులకు తల్లిదండ్రులు సహకరించాలని కోరారు.

రోడ్డుపై పడిన చెట్టు తొలగింపు

చెన్నారావుపేట : మండలంలోని జల్లి శివారులోని ఎల్లయ్యగూడెం రోడ్డులో శుక్రవారం అర్ధరాత్రి చెట్టు విరిగి రోడ్డుకు అడ్డంగా పడగా సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని జేసీబీ సాయంతో తొలగింపజేసి రాకపోకలను క్రమబద్ధీకరించారు. అలాగే చెన్నారావుపేట–నర్సంపేట ప్రధాన రోడ్డుపై పలు చోట్ల గుంతలు పడి ప్రయాణికులు ఇబ్బంది పడుతుండగా ఎస్సై రాజేశ్‌రెడ్డి చొరవ తీసుకుని గుంతల్లో సిమెంట్ కాంక్రీట్ వేయించి పూడ్చివేయించారు.

బుక్ ఫెయిర్‌ను విజయవంతం చేయాలి

నర్సంపేట : హైదరాబాద్ బుక్ ఫెయిర్‌ను విద్యార్థులు, తల్లిదండ్రులు, పుస్తక ప్రియులు విజయవంతం చేయాలని ప్రముఖ గ్రంథాలయ ఉద్యమకర్త, కవి కాసుల రవికుమార్ కోరారు. లీడ్ లైబ్రరీ ఆధ్వర్యంలో 'బుక్ ఫెయిర్‌ను సందర్శిద్దాం' పోస్టర్‌ను నిర్వాహకులు రవికుమార్, శోభారాణి శనివారం వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడారు. బుక్‌ఫెయిర్ 11 రోజులపాటు కొనసాగుతుందని తెలిపారు.

సమ్మెకు సంఘీభావం

దుగ్గొండి : మండల కేంద్రంలో సర్వశిక్షా అభియాన్ (ఎస్ఎస్ఏ) ఉద్యోగులు, ఉపాధ్యాయుల చేపట్టిన సమ్మెకు పీఆర్టీయూ నాయకులు శనివారం సంఘీభావం తెలిపారు. ఆ యూనియన్ మండల అధ్యక్షుడు పోలోజు భిక్షపతి ఆధ్వర్యంలో ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమ్మెకు హాజరై నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ మండల అధ్యక్షుడు భిక్షపతి మాట్లాడారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రామస్వామి, శ్రీనివాస్, వాంకుడోతు వీరన్న, సుశీల, పాడి సుదర్శన్, అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

వర్ధన్నపేట : రాష్ట్ర ప్రభుత్వం అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తుందని ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సర్వే ఇన్‌చార్జ్ తాళ్లపెల్లి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. మండలంలోని ఇల్లందలో పంచాయతీ కార్యదర్శి రామారావుతో కలిసి శనివారం ఇందిరమ్మ ఇండ్ల సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడారు. ప్రతి ఇంటికీ వెళ్లి వివరాలు సేకరించనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు గద్దం సమ్మయ్య, తాటికాయల మంజుల, తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత

చెన్నారావుపేట : మండలంలోని ఖాదర్‌పేటలో గూడ జానమ్మ, గూడ మాధవిలకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు మహేందర్ శనివారం అందజేసి మాట్లాడారు. ఎమ్మెల్యే మాధవరెడ్డి చొరవతో చెక్కులు మంజూరయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు పెంతల రాజు, పార్టీ గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు ఐలయ్య, బీసీ సెల్ మండల ఉపాధ్యక్షుడు రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్స్ డే

రాయపర్తి : మండల కేంద్రంలో పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం పెన్షనర్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెన్షనర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు రామ్మోహనాచారి అధ్యక్షత వహించగా శ్రీపాద సోమయ్య మాట్లాడారు. పెన్షన్‌కు కారణమైన డికార్స్, జస్టిస్ వైవీ.చంద్రచూడ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. వృద్ధాప్యంలో పెన్షన్ పొందడాన్ని హక్కుగా అభివర్ణించారు. కార్యక్రమంలో సమన్వయకర్త రావుల భాస్కర్‌రావు, అసోసియేషన్ ప్రతినిధులు సోమలక్ష్మి, సోమక్క, ఉస్మాన్, పెద్దగోని ప్రేమలీల, లక్కం నర్సయ్య, రాణమ్మ, రహీం తదితరులు పాల్గొన్నారు.

ధ్యానంతో మానసిక ప్రశాంతత

నర్సంపేట : ధ్యానంతో మానసిక ప్రశాంతత లభిస్తుందని గీతాంజలి హైస్కూల్ ప్రిన్సిపాల్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. పట్టణంలోని ఆ స్కూల్‌లో అంతర్జాతీయ ధ్యాన దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులతో ప్రముఖ యోగాగురువు సదానందం బాపూజీ ధ్యానం చేయించారు. అనంతరం సదానందం మాట్లాడారు. ప్రతిరోజూ ధ్యానం చేస్తే మానసికంగా బలోపేతమవుతారని, తలపెట్టిన పనులు విజయవంతం అవుతాయని తెలిపారు.

బాలాజీ టెక్నో స్కూల్‌లో..

నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని లక్నెపల్లి శివారులోని బాలాజీ టెక్నో స్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పెరుమాండ్ల రాజేంద్రప్రసాద్ మాట్లాడారు. మానసిక ఆరోగ్యానికి ధ్యానం ఉపకరిస్తుందని తెలిపారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ధ్యానమే సరైన మార్గమని చెప్పారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు రియాజుద్దీన్, సరిత, భవానీ చంద్, యాకుబ్‌రెడ్డి, క్రాంతికుమార్, ప్రదీప్ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

'సీఎం కప్'లో జయకేతనం



గీసుకొండ : మండలానికి చెందిన వాలీబాల్ బాలికల, బాలుర జట్లు సీఎం కప్ జిల్లా స్థాయి పోటీల్లో జయకేతనం ఎగరేశాయి. బాలికల జట్టు జిల్లాస్థాయిలో విజేతగా నిలవగా బాలుర జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది. వరంగల్‌లో శనివారం జరిగిన పోటీల ముగింపు కార్యక్రమంలో విజేతలుగా నిలిచిన బాలుర, బాలికల జట్లను కలెక్టర్ సత్యశారద అభినందించారు. మండలానికి చెందిన బాలికల, బాలుర జట్లు ప్రతిభ చాటడం పట్ల మండల ప్రత్యేక అధికారి సురేశ్, ఎంపీడీఓ కృష్ణవేణి, హెచ్‌ఎం పట్టాభి హర్షం వ్యక్తం చేశారు.

కబడ్డీ పోటీల్లో..



దుగ్గొండి : సీఎం కప్ కబడ్డీ పోటీల్లో మండల జట్టుకు ద్వితీయ స్థానం లభించింది. ఈ సందర్భంగా కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రాంరెడ్డి మాట్లాడారు. గ్రామీణ క్రీడాకారులు జాతీయస్థాయికి ఎదగాలని కోరారు. కార్యక్రమంలో కబడ్డీ అసోసియేషన్ మండల అధ్యక్షుడు పుప్పాల ఎల్లయ్య, మండల ప్రధాన కార్యదర్శి కక్కెర్ల మల్లికార్జున్, పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

ఖోఖో పోటీల నిర్వహణకు ఏర్పాట్లు

గీసుకొండ : మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్ మైదానంలో జనవరి 8 నుంచి 11 వరకు రాష్ట్ర స్థాయి సీనియర్ ఖోఖో పోటీల నిర్వహణ కోసం ఏర్పాట్లు మొదలయ్యాయి. మైదానంలో సీఐ మహేందర్ 2 టిప్పర్లతో శనివారం ఎర్రమట్టి పోయించి చదును చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు వీరగోని రాజ్‌కుమార్ ఏర్పాట్లను పరిశీలించి మాట్లాడారు. పోటీల నిర్వహణకు తమ సహకారం ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో టోర్నీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కోట రాంబాబు, మాజీ సర్పంచ్ దౌడు బాబు, హెచ్‌ఎం పట్టాభి, నాయకులు మేకల బాబు, వేణు, రాజేశ్, కుమారస్వామి పాల్గొన్నారు.

సఖి కేంద్రం సేవలు వినియోగించుకోవాలి

వర్ధన్నపేట : సఖి కేంద్రంలో లభిస్తున్న సేవలను బాధిత మహిళలు, బాలికలు వినియోగించుకోవాలని కేస్ వర్కర్లు తిరుమల, స్వప్న కోరారు. మండలంలోని ల్యాబర్తిలో, వర్ధన్నపేట మండలం మహిళ సంఘ సభ్యులతో జెడ్పీ హైస్కూల్‌లో శనివారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడారు. హెల్ప్‌లైన్ నంబర్లు 181, 1098ల సేవలపై వివరించారు. కార్యక్రమంలో వీఓఏ కవిత,, హెచ్‌ఎం బాలకిషన్, తదితరులు పాల్గొన్నారు.

ఫుడ్ ఫెస్టివల్

ఖానాపురం : మండలంలోని అశోక్‌నగర్ హైస్కూల్‌లో శనివారం ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీదేవి హాజరై మాట్లాడారు. విద్యార్థులు ఎదుగుదలలో పోషకాహారం కీలకమన్నారు. జంక్ ఫుడ్ వల్ల కలిగే నష్టాలు, పోషకాహారంతో కలిగే లాభాలను అవగాహన కలిగించడంపై హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలాజీ, రజిత దేవి, సాంబయ్య, రాజు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు



నర్సంపేట : పండ్లు పంపిణీ చేస్తున్న శాంతికుమార్, తదితరులు

నర్సంపేట : పట్టణంలో ఏపీ మాజీ సీఎం, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ మాజీ డైరెక్టర్ నాడెం శాంతికుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు సుదర్శన్, జిల్లెపల్లి దినేశ్, శ్రీనివాస్, రాములు, రాజు తదితరులు పాల్గొన్నారు.

దాసరిపల్లిలో..

మండలంలోని దాసరిపల్లిలో ఏపీ మాజీ సీఎం, వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. యువకులు కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. బాణసంచా కాల్చారు. వేడుకల్లో కాలే రాజు, గాదం అన్వేష్, మేరుగు శ్రీనివాస్, అమ్మ హరీశ్, పోతరాజు కుమారస్వామి, కోరె మల్లేశం, ముల్కనూరి విఘ్నేశ్, ముద్రబోయిన శివకుమార్, కొక్కెరగొండ శ్రీకాంత్, వెంకటేశ్, పంజాల పవన్‌కల్యాణ్, తదితరులు పాల్గొన్నారు.



సంగెం : కేక్ కట్ చేస్తున్న యువకులు

తిమ్మాపూర్‌లో..

సంగెం : మండలంలోని తిమ్మాపూర్‌లో ఏపీ మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అభిమానులు కేక్ కట్ చేశారు. బాణసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బాషబోయిన మణి, మెంతుల అనిల్, సతీశ్, పండుగ రాజు, పోశాల రాజేశ్, మధు, కాల్వ అశోక్, కాగితాల శ్రీనివాసచారి, అచ్చుత్, విక్రమ్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో ఆరోగ్య పరిరక్షణ

- డీడబ్ల్యూఓ రాజమణి

వర్ధన్నపేట : పౌష్టికాహారంతో ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చని డీడబ్ల్యూఓ రాజమణి తెలిపారు. పట్టణంలోని ఐసీడీఎస్ కేంద్రంలో అంగన్‌వాడీ కార్యకర్తలకు అయోడిన్ లోపం, రుగ్మతలు, పౌష్టికాహార ఆవశ్యకతపై శనివారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. బాలింతలు, కౌమార బాలలు అనేక రుగ్మతలకు ఎదుర్కొనే అవకాశం ఉందన్నారు. పెరటి తోటలో సీజనల్‌గా దొరికే పండ్లు, ఆకుకూరలు, కూరగాయలు ఆహారంలో క్రమం తప్పకుండా తీసుకోవాలని సూచించారు. కాకతీయ వైద్య కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అరుణ మాట్లాడుతూ అయోడిన్ ఉప్పు లోపం వల్ల థైరాయిడ్, గాయిటర్ లాంటి వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందన్నారు. గర్భిణులు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని చెప్పారు. సమావేశంలో సీడీపీఓ డెబోరా, కేఎంసీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అనూష, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ కార్తీక్, గ్లోబల్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ జిల్లా కోఆర్డినేటర్ నల్లబెల్లి రాజు, వర్ధన్నపేట, గీసుకొండ ఓఆర్‌డబ్ల్యూలు పంజా నరేశ్, శివ, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాజమణి

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



గీసుకొండ : చీరలు అందజేస్తున్న కొమురారెడ్డి

దుగ్గొండి : మండలంలోని పొనకల్‌లో శనివారం మినీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఎంపీడీఓ అరుంధతి, డిప్యూటీ తహసీల్దార్ ఉమారాణి, గ్రామ ప్రత్యేక అధికారి మోడెం శ్రీధర్ గౌడ్, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాసరెడ్డి కేక్ కట్ చేశారు. అనంతరం క్రిస్టియన్లకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కవిత, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొత్తకొండ రవివర్మ తదితరులు పాల్గొన్నారు.

గీసుకొండ : కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు దౌడు ప్రవీన్‌కుమార్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శనివారం మినీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ఆ పార్టీ పరకాల నియోజకవర్గ అధికార ప్రతినిధి చాడ కొమురారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకుల జావిద్, దౌడు సంపత్, తదితరులు పాల్గొన్నారు.

ఖానాపురం : మండల కేంద్రంలోని గుడ్‌న్యూస్ బాప్టిస్ట్ చర్చిలో నర్సంపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యడ్ల జగన్మోహన్‌రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఆర్‌ఐలు సత్యనారాయణ, స్వామి, ఏఎస్ఓ సుగుణ, వేణుగోపాల్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండ : మండల కేంద్రంలోని సీబీసీ చర్చిలో తహసీల్దార్ రాజ్‌కుమార్ కేక్ కట్ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు బక్కి అశోక్, పెండ్యాల హరిప్రసాద్, నాయకులు చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

వర్ధన్నపేట : మండలంలోని నల్లబెల్లి గ్రామంలోని ఏక్లేసియా చర్చిలో పాస్టర్ సుమన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు కాజీపేట ఎకేసియా మినిస్ట్రీస్ వ్యవస్థాపకుడు, బోధకులు బిషప్ డానియల్ కళ్యాణపు హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో సంఘ పెద్దలు అబ్రహం, ఎలియా, ప్రవీణ్, కరుణాకర్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లి : మండల కేంద్రంలోని జీసస్ గాస్పెల్ బాప్టిస్టు చర్చిలో సామూహిక ప్రార్థనలు చేశారు. అనంతరం కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణ, ఎంపీడీఓ నర్సింహమూర్తి, పాస్టర్లు ముత్తయ్య, రూబెన్, తదితరులు పాల్గొన్నారు.

చైతన్యమే లక్ష్యంగా స్వయం పరిపాలన



విద్యార్థులు, ఉపాధ్యాయులతో చైర్మన్ రమేశ్, తదితరులు

- మదర్స్ ల్యాండ్ హైస్కూల్ చైర్మన్ రమేశ్

నర్సంపేట : విద్యార్థులను చైతన్యవంతం చేసే లక్ష్యంతో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహిస్తున్నట్టు మదర్స్‌ల్యాండ్ హైస్కూల్ చైర్మన్ రమేశ్ తెలిపారు. పట్టణంలోని ఆ స్కూల్‌లో శనివారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా విద్యాధికారిగా టి.గణేశ్, మండల విద్యాధికారిగా ఎం.సాయి మనోజ్, సీఆర్‌పీగా సిద్ధార్థ, కరస్పాండెంట్‌గా ఎం.సింధు, చైర్మన్‌గా కె.రిత్విక్ చంద్ర, ప్రిన్సిపాల్‌గా ఎన్.లక్ష్మీశ్రావ్య వ్యవహరించి ఆకట్టుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులను మరిపించేలా విద్యాబోధన చేపట్టారు. అనంతరం స్కూల్ చైర్మన్ రమేశ్ మాట్లాడారు. మెరుగైన సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు కీలకమని చెప్పారు. విద్యార్థుల ఉపాధ్యాయుల పట్ల గౌరవం, క్రమశిక్షణ కలిగి ఉండాలని సూచించారు. అనంతరం ప్రతిభ చాటిన విద్యార్థులను ఆయన అభినందించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నవిత, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.